


You are ONE , there is no other magazine like your web magazine,
This month is a mile stone for your magazine,
This koumudi editor have best vision about the reader pulse ,
In India r any where if u start any work you can do best,

sun is one,
like you are one in this web magazine world,
in this world two is so many like
Manasu buddhi,
sun and moon,
inhale and exhale,
day and night,
jayam and vijayam,
positive and negative,
not like that you are **one** ,
Sobhan babu article is very good

***Mr. Rao,***
***+91 9848184899,***
***Safe Travels,***
***Hyderabad.***

Your UGADI issue is very good. Above all the articles, Tributes paid by Sri.Gollapudi Maruthi Rao and Sri.Sathibabu touched our hearts. Particularly, the experiences shared by Sri.Sathibabu moved me. I heard some what differently about Sri.Sobhanbabu garu. But, the incidents described by Sathibabu garu revealed real facts and personality of Sri.Sobhanbabu. The concluding part of the article made me to shed tears. Sri.Sathibabu is very fortunate to share such a beautiful moments with Sri.Sobhanbabu and it is very unfortunate to miss a great artiste, who is still admired by Andhra audience.

***M.Janga Reddy***
***Hyderabad.***

గాయత్రీదేవి వ్యాసం చదవగానే ఒక గాలి వూపుకి నీటిలో అలలు కదిలినట్లుగా, ఒక్కో సంఘటనా మనల్ని రెక్కపుచ్చుకుని తీసుకువెళ్ళి పాత చిత్రాల మధ్య కూలవేసింది. బెజవాడలో నాన్నగారు (రావూరు వెంకట సత్యనారాయణ గారు) ఆంధ్రప్రభలో పనిచేసేప్పుడు, ఉషశ్రీగారు, నాన్నగారు రోజూ కలుకుంటుండే వారు. ఉషశ్రీ గారి వాగ్ధాటికి తలవంచనివారు లేరు. ఆయనంటే అమితమైన గౌరవం నాకు. వారూ, నాన్నగారూ మాట్లాడుకుంటూ ఉంటే ఇద్దరికీ చెరొక కప్పు కాఫీ ఇచ్చి ఆ మాటలు వింటూ ఉండేదాన్ని. ఇంకొక కోణం నుంచీ కూడా ఆయన నాకు గురుతుల్యులు. నేను హిందీ చదివేటప్పుడు శ్రీ చిరావూరు సుబ్రహ్మణ్యం గారు హిందీ సాహిత్యం బోధిస్తుండేవారు. వారూ, ఉషశ్రీ గారు కూడా బాగా స్నేహితులు. ఎక్కడో ఒక చోట కూర్చుని ఎప్పుడూ రామాయణ, భాగవతాల మీద చర్చ సాగిస్తూ వుండేవారు. ఆ విధంగా మా గురువుగారి స్నేహితులుగా కూడా ఉషశ్రీ గారంటే నాకు మీదుమిక్కిలి గౌరవం.

దేవుడ్ని తలుచుకుంటే ఎటువంటి శాంతి మనసుకి కలుగుతుందో ఈ సాహితీ ప్రపంచంలో అవతార కవుల్ని తలచుకుంటేనూ అంత శాంతి కలుగుతుంది. ఒకరోజు ఆయన వచ్చి " నువ్వు రోజూ రెండు గుడ్లు తింటూ వుండు.." అన్నారు. నేను ప్రశ్నార్థకంగా మొహం పెట్టాను. 'నీ రేడియో ప్రసంగం విన్నాను..బావుంది.కానీ గొంతులో బలంలేదు. మాట అంటే జమాయించి రావొద్దూ' అన్నారు.
ఇన్ని జ్ఞాపకాలకి తెరదీసిన ఆ వ్యాసం వ్రాసిన వారి కుమార్తె గాయత్రీ దేవి గారికీ, ప్రచురించిన మీకూ ధన్యవాదాలు. వ్యాసాన్ని చదివి హాయిగా ఫీలయ్యాను.

*జ్ఞాన ప్రసూన*

ఈ నెల అందించిన ప్రత్యేక వ్యాసాలు చాలా ప్రత్యేకంగా ఉన్నాయి. ప్రింట్ లో కానీ, ఇంటర్ నెట్ లో కానీ ఎక్కడా రాని సత్తిబాబు గారి వ్యాసం చాలా నొస్టాల్జిక్ గా ఉంది. శోభన్‌బాబు గారితో ఆయన దిగిన ఫోటో బహుశా శోభన్‌బాబు గారి సినీ కెరీర్‌లో సెట్లో తీయించుకున్న ఆఖరి ఫోటోనేమో.. ఇలా ఆలోచిస్తే చాలా విచిత్రంగా అనిపిస్తుంది. అప్పటినుంచీ ఇప్పటివరకూ తన ఫోటో బయటికే రానివ్వని శోభన్ బాబు గారి వ్యక్తిత్వానికి జోహార్లు. మీరు టైమ్లీ గా వేసిన వ్యాసాలు సమకాలీన అంశాలని విభిన్నంగా అందించేందుకు కౌముది చేస్తున్న కృషికి నిదర్శనం. మన కౌముది నుంచీ ఇలాంటి ఆసక్తి కరమైన అంశాలు మరిన్ని వస్తూ ఉండాలని శిస్తున్నాము.

*గరికిపాటి విశ్వేశ్వరం - గౌహతి, అస్సాం*
*ఎం.వి.ఎస్.కె.ప్రసాద్ - డిట్రాయిట్*
*కె.రామారావు - కోల్ కటా*
*కాకాని శుభప్రియ - డిట్రాయిట్*

అబ్బా..ఎన్నాళ్ళయిందో మా గురువు గారు ఉషశ్రీ గారి గురించి చదివి. అందునా స్వయానా వారి కుమార్తె గారే వ్రాసిన వ్యాసం చదివి ఆనందభరితులమయ్యాము. వారు చెప్పినట్లే ఇంకా ఉషశ్రీగారి ధర్మ సందేహాలు మా చెవుల్లో గింగురు మంటున్నాయి. ఆ ధర్మ సందేహాల శైలిలో మిమిక్రీ ఆర్టిస్టులు అనేక అంశాలు వేదిక మీద ప్రదర్శిస్తూ ఉండేవారు. అలా ఆంధ్రాయూనివర్సిటీలో తరచూ వేదిక మీద వినిపించే 'సుత్తి,' అన్న పదమే 'నాలుగు స్తంభాలాట' సినిమాలో చోటు చేసుకుని అంత ప్రాచుర్యం పొందింది. ఎంతో మందిని ప్రభావితం చేసిన ఉషశ్రీ గారిని తెలుగు వారు ఎన్నటికీ మరచిపోలేరు.

*గద్దే శివరామ శర్మ, మాటుంగా, ముంబాయి*

ఉషశ్రీ గారి గురించి ఈ తరం పాఠకులకి అనేక విలువైన విశేషాలు అందించారు. చాలా సంతోషం. మొన్న శ్రీరామ నవమి రోజునే మా నాన్న గారు ఉషశ్రీ గారిని తలచుకున్నారు. ఆయన ఉండగా భద్రాచలంలో శ్రీరామ నవమి విశేషాల్ని ఆకాశవాణిలో ఎలా వివరించేవారో మాకు కథలు కథలుగా చెప్పారు. ఏమైనా ఇలాంటి అరుదైన వ్యాసాలు అందించే కౌముది ఇంటర్నెట్‌లో తన ప్రత్యేకతని నిలబెట్టుకుంటోంది.

*అమంచర్ల శ్రీవాణి , రాజమండ్రి*

'ఊసులాడే జాబిలట..' సీరియల్ యదార్థ సంఘటన అని చెప్పి వూరిస్తున్నారు.. నిజ కథనాన్ని నవల చివరి భాగంలోనైనా వివరిస్తారా?

*ఏచూరి బసవపూర్ణ ప్రసాద్ , మియామి, ఫ్లోరిడా*

'ఊసులాడే జాబిలట..' చాలా సున్నితంగా సాగుతోంది. ఆ ఉత్తరాలు చదువుతుంటే వాళ్ళిద్దరినీ కళ్ళముందు చూస్తున్నట్లే ఉంది. ఇంత మంచి శైలితో వ్రాస్తున్న రచయిత్రి గారిని అభినందించి తీరాలి. మళ్ళీ నెల ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నాము.

*లలిత, హరి ప్రియ, మాధురి, సత్యవాణి - విజయవాడ*

మా వూరికి పక్కనే ఉన్న మాజేరులో 20 ఏళ్ళ క్రిందట ఇంత కథ జరిగిందా? ఏమో ..ఏమైనా మళ్ళీ ఆ పరిసరాలని ఇక్కడెక్కడో ఉన్న మాకు గుర్తు చేసి నెల నెల మమ్మల్ని మా వూరు తీసుకెళ్తున్న రచయిత్రి గారికి ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలీడం లేదు.

*చలసాని కృష్ణప్రసాద్ , సింగపూర్ ( స్వగ్రామం: చల్లపల్లి , కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్)*

'రేపటి కొడుకు' , 'వస్తాను నేస్తం' చాలా సస్పెన్స్ తో సాగుతున్నాయి. రెండు కథల్లోనూ ప్రతినెలా సస్పెన్స్ పెట్టి మమ్మల్ని గోళ్ళు కొరుక్కునేలా చేస్తున్నారు, మళ్ళీ సంచిక వచ్చేదాకా..

*బండ్ల జ్యోతిర్మయీ చౌదరి , ఫోల్సం, కాలిఫోర్నియా*

'నాలుగు దినాలు' కథా శైలి మళ్ళీ మాకు విశాఖపట్నాన్ని గుర్తుకు తెచ్చింది. ఎంచుకున్న కథా వస్తువు కూడా ఆలోచింపచేసేలా ఉండి గుండె తలుపుల్ని తట్టింది. రచయిత కవనశర్మ గారికి అభినందనలు.

*డి.వి.కృష్ణారావు, పూనా*

అన్నపూర్ణ గారి 'కని విప్పు' కథ చాలా బావుంది. మా ఫ్రెండ్స్ సర్కిల్ లో ఖచ్చితంగా ఆ కథలో చెప్పినట్లే ఆడవాళ్ళ దగ్గరకి వెళ్ళి ఎప్పుడూ కబుర్లు చెబుతూ ఫోజుకొట్టే 'మహాశయుడు' ఒకరున్నారు. ఆయన భార్యకి ఈ చిట్కా చెప్పాలి. లేదా ఈ సారి మేమే అతగాడి మీద ఈ చిట్కా ప్రయోగించి చూడాలి. అప్పుడైనా గురుడు మాకు ఫోజు కొట్టడం మానతాడేమో. చాలా మందికి ఎదురయ్యే విచిత్ర సమస్యని కథా రూపంలో విస్తరించిన విధానం బావుంది.

*ఎస్.ఎస్.కె. కావ్య , మినియాపోలిస్*

'అమ్మకే కరమౌ ఈ పదం , నా జనని సమం' అంటూ అద్భుతమైన పద ప్రవాహంతో సంజి శ్రీరామ్ గారు రాసిన కవిత మాకు చాలా నచ్చింది. చదువుతుంటే మమ్మల్ని ఒక విధమైన లయ కట్టిపడేసింది.

*రాచకొండ సత్యమూర్తి - సికింద్రాబాదు*

ఈ నెల కవితలన్నీ ఒకదానికొకటి పోటీ పడుతున్నట్లున్నాయి. స్వాతి శ్రీపాద గారి కవిత మళ్ళీ మళ్ళీ చదివించింది. తమస్విని గారి 'నీ రేయి నాదోయి' అత్యద్భుతంగా వుంది. హేట్సాఫ్ ఫర్ దట్ టాపిక్. ఎంతో మంది ఆడవారి మనసులోని భావాలకి అక్షరరూపం ఆ కవిత. తమస్విని ఎవరు? అమ్మాయా , అబ్బాయా? వారి ఎడ్రసు చెప్పగలరా?

*లంకపల్లి వీణాధరి, కువైట్*

ఈనెల 'అసామాన్యులు' కథనం చదివి నిసార్ లాంటి వ్యక్తులు మన నేల మీద ఉన్నారంటే నమ్మలేక పోయాం. ఈ వ్యాసం కోసం రచయిత పడిన శ్రమ కూడా కథనంలో కళ్ళకి కట్టినట్లు తెలుస్తోంది. ఆయన పడుతున్న శ్రమ వల్ల అలాంటి విశిష్ట వ్యక్తులు ప్రపంచమంతా పరిచయమౌతున్నారు. ఇంత విభిన్నమైన ఫీచర్స్ అందిస్తున్న మిమ్మల్నీ అభినందిస్తున్నాం.

*ఆర్.వి.రమణమూర్తి - సన్నీవేల్, కాలిఫోర్నియా.*

ఈ నెల కౌముదిలో నిసార్ గురించి చదివి ఆనందాశ్చర్యాలకు లోనయ్యాము. నేను చిన్నపిల్లగా వున్నప్పటినుంచీ నిసార్‌ని చూస్తుండేదానిని. కూరగాయలకోసం అమ్మ వెళ్ళేప్పుడూ నేనూ జతగా వెళ్ళేదాన్ని. పెద్దయ్యాక నేనొక్కదాన్నే వెళ్ళి నిసార్ దగ్గరే కూరగాయలు తెచ్చేదాన్ని. మీరు వ్యాసంలో రాసినట్లే అతను తూకంలేకుండా, నిజాయితీగా ఇస్తాడు. మా వీధిలో వాళ్ళెవరూ మోండా మార్కెట్‌కి వెళ్ళేవాళ్ళం కాదు. ఈ వ్యాసం గురించి చదవగానే నాకు తెలిసిన వాళ్ళందరికీ చెప్పాను. ఆ మంచి వ్యక్తిని అందరికీ పరిచయం చేసారు. రచయిత కి మా అభినందనలు.

*డి.వి.కృష్ణప్రియ , కార్సన్ సిటీ, నెవడా*

సినీ కదంబంలో ఎప్పుడూ పాత కబుర్లేనా అనుకుంటూ ఉండేవాళ్ళం. అలాంటిది ఈ నెలలో మీరు 'గమ్యం' గురించి వ్రాసిన ప్రత్యేక శీర్షిక చదివాక మళ్ళీ సినిమా చూసాము. రచయిత నాగరాజు గారిని ప్రత్యేకంగా అభినందించాలి. తెలుగు తెరకి మరో 'ఆత్రేయ' దొరికాడనుకుంటున్నాం. మంచి సంభాషణలని హైలైట్ చేసిన మీ అభిరుచికి జోహార్లు.. కీప్ అప్ దట్ క్వాలిటీ..

*వై.వి.ఎస్.రాములు, వరంగల్*

'మామంచి టీచర్లు' శీర్షిక చాలా ఆసక్తి కరంగా వుంటోంది. అవి చదివినప్పుడల్లా మా మాస్టర్లు గుర్తుకొస్తున్నారు. ఈ నెల ప్రసాద రావు గారు అంత పెద్ద హోదాలో ఉండికూడా చిన్నప్పటి నుంచీ గుర్తుంచుకున్న టీచర్ల గురించి వ్రాయడమే కాక వాళ్ళ ఫోటోలు కూడా భద్రపరచి వ్యాసాన్నికి జతచేయడం బావుంది. వారి ఉత్తమ సంస్కారానికి నా నమస్కారాలు.

*అయ్యల శ్రీవాణీ కుమారి , హైదరాబాదు*

'హాస్య వల్లరి'లో ఈ నెల ప్రవేశపెట్టిన మల్లాది, యర్రంశెట్టి శాయి గార్ల మినీ కథలు, జోక్స్ కడుపుబ్బా నవ్వించాయి. ప్రతినెలా వీటిని కొనసాగించండి.

*కె.వి. గోపాల రావు, న్యూజెర్సీ*